# సలామ్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

## ఒక కవికి ఇంత కన్నా ఏం కావాలి ?

## తెలంగాణ చిన్న పత్రికలు ఎండ్ మ్యాగ్జిన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోళ్ల రమేష్






**ధర్మఘంట , నవంబర్ 12 హైదరాబాద్:**

ఒక కవి పాడెను మోసిన ముఖ్యమంత్రిని మేము ఇప్పటి వరకు చూడలేదు, గత ప్రభుత్వాల అధినేతలు శ్రద్ధాంజలి సందేశాలను పంపడం వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా పలకరించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం చూసాము. కానీ ఇలా అంతిమయాత్రలో పాల్గొన్న వారిని చూడలేదు. 2023లో దివంగత గద్దర్ మరణించినప్పుడు పీసీసీ అద్యక్షుడిగా ఉండి వారి అంతిమ యాత్రలో ఏ విధమైన గౌరవం ఇచ్చారో మనం అందరం చూసాము. తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత సినిమా అవార్డులను గద్దర్ అవార్డులుగా ప్రకటించి గద్దర్ కి గొప్ప గౌరవం కల్పించారు. ఇప్పుడు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి గా అందెశ్రీ కీ ప్రభుత్వ లాంచనాలతో అంతిమ సంస్కారాలు జరిపించమని చెప్పి వారి కుటుంబానికి సంతాపం తెలుపవచ్చు కానీ రేవంత్ రెడ్డి అలా చేయకుండా అందెశ్రీని వారి సొంత మనిషిలా భావించి తాను రాష్ట్ర ముఖ్యమంత్రి అనే విషయం కూడా పక్కన పెట్టి అన్నీ తానై వారి పాడె మోసినారు మాకు తెలిసినంత వరకు దింపుడుకళ్ళం దగ్గర చనిపోయిన వారి కుటుంబ సభ్యులు మాత్రమే చివరి సారిగా పిలుస్తారు. అలాంటిది రేవంత్ రెడ్డి అందెశ్రీ చెవిలో అన్నా అని పిలిచి నోట్లో పాలు పోయడం ఇవన్నీ ఒక ముఖ్యమంత్రి హెూదాలో ఉండి చేశారు. అంటే అందెశ్రీ పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కున్న ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి. అలాగే అందెశ్రీ కి ఇంతటి మహెూన్నతమైన స్థానం కల్పించిన రేవంత్ రెడ్డి కూడా మహెూన్నతమైన వ్యక్తిగా గొప్ప మానవతావాదిగా చరిత్రలో నిలిచిపోయారు. సామాన్య ప్రజల ముఖ్యమంత్రిగా జననీరాజనాలను అందుకున్నారు. అలాంటి గొప్ప మనసున్న ముఖ్యమంత్రికి మరియు ముఖ్యమంత్రితో పాటుగా పాడె మోసిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కి తెలంగాణ చిన్న పత్రికలు ఎండ్ మ్యాగ్జిన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోళ్ల రమేష్ ఉద్యమాభివందనాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక కవికి ఇంతకన్నా ఏం కావాలి నేనైతే, ఒక కవి పాడెను మోసిన ముఖ్యమంత్రిని ఇంతవరకు చూడలేదు. గత ప్రభుత్వాల అధినేతలు రాజాంతఃపురాలలో ఉండి శ్రద్ధాంజలి సందేశాలను పంపిన వారే కానీ, ఇలా ఒక కవి అంతిమయాత్రలో పాల్గొన్న వారు లేరు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోటోకాల్ ను పక్కన పడేసి, రాజకీయాలు, కులాలు, ద్వేషాలు వదిలి, మట్టిలో కలిసి మాయమైపోతున్న అందెశ్రీ పార్థివ శరీరం పక్కన నిలవడం, జోహార్ ప్రకృతికవి అందెశ్రీ! అంటూ నినదిస్తూ చివరిసారిగా, దింపుడు కల్లెం దగ్గర చెవిలో పిలవడం, నోట్లో పాలు పోయడం, అతనికి అందెశ్రీ పట్ల ఉన్న అభిమానానికి, ప్రేమకు తార్కాణమని ఈ దృశ్యాన్ని వీక్షించండంతో పరవసించిపోయానని తెలిపారు.

# మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి





**ధర్మఘంట , నవంబర్ 12 నల్లగొండ:**

ఇటీవల ఆనారోగ్యం మృతి చెందిన మాజీ కౌన్సిలర్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దివంగత దుబ్బ రూప కుటుంబ సభ్యులను రాష్ట్ర రోడ్డు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి దుబ్బ రూప చిత్రపటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళు లర్పించారు.. దివంగత దుబ్బ రూప కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సేవలో అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేశారు. ఆమె మృతి పార్టీకి, ప్రజలకు తీరనిలోటు అని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు జారీ కేంద్రం భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర రోడ్డు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర రోడ్డు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించిన (సదరం శిబిరం) ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు జారీ కేంద్రం భవనాన్ని నేడు ప్రారంభించారు.. ఈ కేంద్రం ద్వారా దివ్యాంగులకు సులభంగా, వేగంగా గుర్తింపు కార్డులు జారీ చేసే సదుపాయం లభించనుంది.. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో ఇది మరో




ముఖ్యమైన అడుగు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం







**ధర్మఘంట , నవంబర్ 12 నకిరేకల్**

ప్రజల అవసరాలకు తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరం కోసం కృషి చేస్తానని, ప్రజా సంక్షేమమే తన ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం రాత్రి నకిరేకల్ పన్నాలగూడెం లోని తన క్యాంప్ కార్యాలయం నందు ప్రజల ఆరోగ్యం కోసం మరియు నియోజకవర్గ అభివృద్ధి పనులకు కావలసిన నిధులపై తన వ్యక్తిగత సహాయకుడి ద్వారా సిఫారసు లేఖలపై సంతకాలు చేశారు. కాలయాపన చేయకుండా, వెంటనే పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ నెల 17న యాదవ్ సంఘం ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో నిర్వహించనున్న "సదర్ సమ్మేళనం" కార్యక్రమం పోస్టర్ ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. నకిరేకల్ మండలం మార్రూర్ గ్రామానికి చెందిన బరిశెట్టి మట్టపల్లి (నరేందర్ బాబు ఎన్నారై) అనారోగ్యంతో నేడు మరణించగా వారి మృతదేహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు.





